ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.04.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో దేశంలో పరివర్తన కనిపిస్తోందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.
2. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తీహార్ జైలులో ఉన్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.
3. సమైక్యత, సమగ్రతను పెంపొందించేందుకు సరికొత్త ఆలోచనలు, చర్యలు, సంస్కరణలను ఉత్పన్నం చేసే లక్ష్యంతో పరివర్తన చింతన్ పేరుతో కొత్త ఢిల్లీలో త్రివిధ దళాల సమావేశం జరుగుతోంది.
4. రాష్ట్రంలో ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

KISHAN

ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో దేశంలో పరివర్తన వచ్చిందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గంలో ఈరోజు బూత్ లెవల్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒక దశాబ్దం క్రితం దేశం తీవ్రవాదంతో, అరాచకత్వంతో ఉడికిపోయిందని, ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో వూహించని పురోభివృద్ధి, శాంతి పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. మూడవ సారి ప్రధానమంత్రిగా నరేంద్రమోది ప్రమాణం చేయడం ఖాయమన్నారు. దిగుమతులపై ఆధారపడిన మన దేశం ఇప్పుడు స్వయం సమృద్ధం గల స్వశక్తి దేశంగా బొమ్మల తయారీ నుంచి చంద్రయాన్ వరకు తయారీ దేశంగా ప్రపంచ వ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల ఎగుమతిదారుగా అవతరించిందని చెప్పారు. లవ్ జిహాద్ కు మద్దతుగా రెచ్చగొట్టే విధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి ఖండించారు. ఇందుకు విరుద్ధంగా భారతీయ జనతా పార్టీ త్రిపుల్ తలాక్ పద్ధతిని రద్దు చేసి, ముస్లిం మహిళలను కాపాడిందని కూడా కేంద్ర మంత్రి తెలిపారు.

PN

KAVITHA

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. తన కుమారునికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటీషన్ ను కోర్టు త్రోసిపుచ్చింది. గత నెల 15న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసి విచారణ అనంతరం 26వ తేదీన తీహార్ జైలుకు తరలించారు. కాగా, రెగ్యులర్ బెయిల్ పిటీషన్ పై విచారణ ఈ నెల 20న జరగనుంది.

PN

REV.CDS

కొత్త ఢిల్లీలో త్రివిధ దళాల సమావేశం జరుగుతోంది. సమైక్యత, సమగ్రతను పెంపొందించేందుకు సరికొత్త ఆలోచనలు, చర్యలు, సంస్కరణలను ఉత్పన్నం చేసే లక్ష్యంతో

పరివర్తన చింతన్ అనే పేరుతో ఈ సదస్సు జరుగుతోంది. రక్షణ సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ అనిల్ చౌహాన్ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తున్నారు. త్రివిధ దళాలకు చెందిన సంస్థలు, సైనిక వ్యవహారాల విభాగం, రక్షణ సిబ్బంది, సమీకృత కేంద్ర కార్యాలయం దళాలకు చెందిన అధిపతులు అందరూ తొలిసారిగా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. భారత రక్షణ దళాలు భవిష్యత్తులో ఎటువంటి యుద్ధాలనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్న లక్ష్యంతో ఒక భారీ పరివర్తన దిశగా త్రివిధ దళాలు ముందుకు సాగుతున్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

NSD

COMPLAINT

మెదక్ లోక్ సభ స్థానం బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఈరోజు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వెంకట రామిరెడ్డి గత రాత్రి ప్రభుత్వ ఉద్యోగులతో రహస్య సమావేశం నిర్వహించి, డబ్బు పంపిణీ చేసి, ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు. సిద్ధిపేట కలెక్టర్, ఎస్పీ, ఏఆర్ఓ తదితర అధికారులపై చర్య తీసుకోవాలని ఆయన ముఖ్య ఎన్నికల అధికారిని డిమాండ్ చేశారు. ఈ రహస్య సమావేశం గురించి కలెక్టర్ కు, పోలీస్ కమిషనర్ కు సమాచారం ఇచ్చిన ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్క్వాడ్ చాలా ఆలస్యంగా రావడంతో వెంకటరామిరెడ్డితో సహా చాలామంది అక్కడ నుంచి ముందుగానే వెళ్ళిపోయారని, కనుక అధికారులపై చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

PN

రేణుకా చౌదరి

ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి ఈ నెల 10వ తేదీన ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ చెప్పారు. ఖమ్మంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే బుధవారం ఉదయం 11 గంటలకు రాజ్యసభలో ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం నిర్ణయించుకున్నారని, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీకి వెళుతున్నట్లు చెప్పారు. పిటిసి ఖమ్మం

BRS

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వంద కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తుక్కుగూడ బహిరంగ సభ నిర్వహించిందని బి.ఆర్.ఎస్ ఆరోపించింది. కాంగ్రెస్ లో ఏ ఒక్క నాయకుడు కూడా గత నాలుగు నెలల్లో తమ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పలేదని  బి.ఆర్.ఎస్ నేత మన్నె కిషాంక్ ఈరోజు హైదరాబాద్ లో విమర్శించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తన ప్రభుత్వంలో జాతీయ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ ను ప్రోత్సహించారని అంటూ కిషాంక్, ఇందుకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు.

BJP

రాష్ట్రంలో కరువు పరిస్థితికి, రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యతని బిజెపి శాసనసభ పార్టీ నేత, నిర్మల్ ఎమ్.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతతో బాధపడుతున్నారన్నారు. నీరు లేక, పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుత రైతుల పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యతన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేటాయించిన 7 వేల కోట్ల రూపాయల రైతుబంధు నిధులను పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణాలను మాఫీ చేస్తామని, రైతుబంధు కింద రైతులకు, కౌలుదారులకు, రైతు కూలీలకు ఎకరాకు పది వేల రూపాయలు ఇస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాటతప్పిందని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు.

PN

ARREST

బీఆర్ఎస్ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌ను ఈ ఉదయం పోలీసులు అరెస్టు  చేశారు. ఆ వెంటనే జడ్జి నివాసంలో హాజరుపరిచారు. ఈనెల 22 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో రాహిల్‌ను చెంచల గూడా జైలుకు

తరలించారు. గతేడాది ప్రజాభవన్ వద్ద జరిగిన ప్రమాదంలో రాహిల్ ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. యాక్సిడెంట్ అనంతరం రాహిల్ దుబాయ్ పారిపోవడంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. దుబాయ్ నుంచి తిరిగి హైదరాబాద్ కు వస్తుండగా పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులో తీసుకున్నారు.

SDP

WEATHER

రాష్ట్రంలో ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో రేపటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు తేలికపాటి వర్షాలు, ఈదురు గాలులు సంభవించవచ్చునని సూచించింది. వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడ వడగాల్పులు వీచవచ్చు.

PN

FEVER

రాష్ట్రంలో సిరిసిల్ల జిల్లా గాంధారి మండలంలోని గిరిజనుల కుగ్రామం ఒకటి గత వారం నుంచి జ్వరాల గుప్పెట్లో మగ్గుతోంది. ఈ తండాలో దాదాపు 300 మంది నివసిస్తున్నారు. వారిలో చాలామంది జ్వరాల బారిన పడ్డారు. ఈ విషయాన్ని జిల్లా వైద్య అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇంతవరకు వారు గ్రామాన్ని సందర్శించలేదు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి తమకు ఒక వైద్య శిబిరాన్ని నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

PTC SIRICILLA

నల్లగొండ

ఆంధ్రప్రదేశ్ తాగునీటి అవసరాల నిమిత్తం, నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా 5,750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువకు నిన్న సాయంత్రం నీటి విడుదల నిలిపివేసిన అధికారులు క్రిష్ణానదీయాజమాన్య బోర్డు సూచనల మేరకు ఈ ఉదయం నుంచి నీటివిడుదల చేపట్టారు. ఎస్సెల్బిసి ద్వారా హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మరో

1350 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు... ఎగువ నుంచి ఎలాంటి ఇన్ ఫ్లో లేకపోవడంతో ప్రస్తుతం సాగర్ లో 511.20 అడుగుల మేర నీరు నిల్వ ఉంది.

పిటిసి నల్గొండ

జనగామ

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సదినియోగం చేసుకోవాలని జనగామ  జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. ఈరోజు ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఇందులో 86 మంది దరఖాస్తు చేసుకోగా మూడు నెలల కాలవ్యవధి గల శిక్షణ కార్యక్రమాలకు 55 మంది హాజరైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి దయానందరాణి కలెక్టర్కు వివరించారు.

పిటిసి జనగామ

కరీంనగర్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా పాలనా యంత్రాంగం ఓటు హక్కు వినియోగం పై ప్రజలకు అవగాహనా కల్పిస్తుండగా, మరో ప్రక్క సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు తన వంతు భాద్యతగా ఓటుపై ప్రజలకు అవగాహనను కల్పిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన దగ్గర నుంచి జిల్లాలో అన్నీ గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ అవగాహన సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు.

పిటిసి కరీంనగర్

**KAVITHA:** A Delhi Rouse Avenue court today denied interim bail to BRS MLC Kavitha in the Delhi excise policy-related money laundering case. Special Judge Kaveri Baweja dismissed the plea, saying the stage was not right to enlarge her on interim bail. Kavitha approached the court for interim bail, saying her 16-year-old